# మిస్సింగ్ ఫైల్

వి.పి.బి.నాయర్ ఐ.పి.ఎస్.

ప్రభుత్వం ఎక్కడ ఉన్నదీ అని ప్రశ్నించుకుంటే, మన మనసులో మెదిలో సెక్రటేరియేట్ కదా!

ముఖ్యమంత్రి, ఇతర మంత్రుల కార్యాలయాలన్నీ అక్కడే ఉన్నా, ఆ పెద్ద ఆవరణ పేరు మాత్రం సెక్రటేరియెట్ అనే ఉంచారు. ఇంత ప్రాముఖ్యం గల కార్యాలయం పేరు సెక్రటేరియెట్ అని ఎందుకు పెట్టారని ప్రశ్నిస్తే కొందరు సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారులు కొద్దిగా గర్వంతో కూడిన చిరునవ్వుతో ఇలా అంటారు. ''ఇది మా సెక్రటరీల పర్మినెంట్ కార్యాలయం

మంత్రుల కార్యాలయాలు ఇందులో ఉన్నవాళ్ళకివి తాత్కాలికమైనవే గదా! మంత్రి మండలులు కూడా వస్తాయి, పోతాయి. కానీ, స్థిరంగా అంటే ఏభై ఎనిమిది సంవత్సరాల వయసు వరకు మేముండేది ఇక్కడే కదా! మాలో కొందరికి ఏభై ఎనిమిది తర్వాత కూడా మరో ఆరు నెలలో, సంవత్సరమో ఇక్కడ ఉంటే మహద్భాగ్యం కలుగుతుంది.

ముఖ్యమంత్రి, మంత్రులు ఏ పార్టీ వారైనా కావచ్చు; ఒకసారి అఖిల భారత పార్టీకి చెందినవారు అధికారంలోకి రావచ్చు, మరోమారు ప్రాంతీయ పార్టీవారు రావచ్చు.

ఏ ఒక్క రాజకీయ పార్టీకి పరిపాలన చేయలేని పక్షంలో రాష్ట్రపతి పాలన అమలులోకి వస్తుంది. అవే మాకు పర్వదినాలు. రాజకీయ పార్టీలు అట్లా అధికారంలోకి వస్తూ పోతూ ఉంటే మా పార్టీ మాత్రం సుస్థిరంగా ఉంటుంది. మాది ఆలిండియా పార్టీ. ఈ పార్టీ పేరు ఆలిండియా సర్వీసెస్. ఈ పార్టీలో మేముంటే ప్రథమశ్రేణి వాళ్ళం. ఐ.పి.ఎస్. అనే ద్వితీయశ్రేణి వాళ్ళు కూడా ఈ పార్టీలో కొనసాగుతారు.

ఆ కాకీ వాళ్ళంటే మాకంతగా అభిమానం లేనందువల్ల, ఈ పార్టీ ఐ.ఎ.ఎస్. పార్టీ అంటేనే సమంజసంగా ఉంటుంది. అడ్మినిస్ట్రేషన్‌లో కట్టి స్వయంటే...

అంటే పరిపాలనను నిరంతరం కొనసాగించేది మా విశిష్ట వర్గమే. ఇంగ్లీషు వాళ్ళకు జ్ఞానం లేక కాదు దీనికి సెక్రటేరియేట్ అని నామకరణం చేసింది. ఈ పేరు ఆచంద్రతారార్కం ఇట్లాగే ఉండిపోతుంది.

ఈ పేరును మార్చటానికి మేం ససేమిరా అంగీకరించం. మంత్రాలయమనీ, సచివాలయమనీ దీన్ని మార్పు చేయటానికి ఎంతోమంది, ఎన్నోమార్లు ప్రయత్నాలు చేశారు.

కానీ ఆ పేర్లు ప్రజలకేం అర్థమవుతాయి? 'పోలీస్ స్టేషన్' అని చెపితే ఎంతటి నిరక్షర కుక్షి అయినా తెలిసిపోతుంది. కానీ రక్షక భట నిలయం అని చెపితే ఎంత పండితుడికైనా తెల్సుకోవటానికి కొంత సమయం పడుతుంది.


సరే; ఇదంతా వదిలేయండి; ఈ బ్యూరోక్రసీ అంటే ఏమిటి? డెమొక్రసీలో కానీయండీ, ఆటోక్రసీలో కానీయండీ, చివరకు హిపోక్రసీలో కానీయండీ ప్రభుత్వ విధానాలను అమలులోకి తెచ్చేది మా బ్యూరోక్రసీయే కదా!

ప్రభుత్వం వారి పరిపాలనా యంత్రాంగమంతా మా ఆధీనంలోనే గదా పనిచేసేది? అందుకే ప్రభుత్వ కార్యక్రమాలన్నింటినీ సక్రమంగా అమలు జరిగేటట్లు చూసేది సెక్రటరీలే.

అందుకే వాళ్ళను కార్యదర్శి అని పిలుస్తారు. కార్యాలను దర్శించేవాడు, అంటే కార్యాలను నడిపించేవాడు, అంటే కార్యాలను పర్యవేక్షించేవాడు కార్యదర్శి. అలాంటప్పుడు చీఫ్ సెక్రటరీ అంటే ప్రధాన కార్యదర్శి... కార్యదర్శులలో ప్రధాని... అపధాన కార్యాలకు బాధ్యుడు, మరియు పర్యవేక్షణ వహించే కార్యదర్శి అన్నమాట.

మా ఐ.ఎ.ఎస్. వాళ్లందరం ఒకేరోజు సమ్మె చేస్తే పరిపాలన స్తంభించిపోతుంది. పరిపాలన శిఖరస్థాయిలో ఒక శూన్యత ఏర్పడుతుంది. అందువల్ల మేమే ''డిఫాక్టో'' పరిపాలకులం. అసలా మాటకొస్తే ''డిఫాక్టో'' ఏమిటి? ''డి జ్యూరె'' కూడా మేమే''.

ఇలాంటి అభిప్రాయాలు కలిగివున్న ఒక సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారి పరశురాం ఎం.ఎ., ఐ.ఎ.ఎస్. మీ స్వంత ఊరు ఏదీ అని అడిగితే,




అతను ఇంగ్లీషులో "భారతం" అని చెప్తాడు.

ఏదో నక్కలగుంట వంటి ఏదో కుగ్రామంలో అతను పుట్టి ఉంటాడు. అందుకే ఆ పేరు చెప్పటానికి అతను మొహమాటపడి ఉంటాడు. చాలామంది ఇదే విధంగా చెప్తారు. మీదే రాష్ట్రం అని అడిగితే బెంగుళూరు అనో బొంబే అనో చెప్తారు. వాళ్ళకు రాష్ట్రం, ఊరు తేడా కూడా తెలియదా?

పరశురాం వయసు సుమారు ఏభై సంవత్సరాలు ఉండొచ్చు. ప్రస్తుతం ఆయన ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్‌లో ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేస్తున్నాడు. ఆయనకున్నది ఒక్కతే భార్య, ఒక్కడే కొడుకు.

భార్య మీనాక్షి చాలాకాలం వరకు గృహకార్యాలకే పరిమితమై, ప్రస్తుతం కాలక్షేపం కోసం ఒక కాన్వెంట్ స్కూల్లో టీచర్‌గా పనిచేస్తూ ఉంది. కొడుకు మనోహర్‌రాం అమెరికాలో ఎలక్ట్రానిక్స్‌లో ఎం.ఎస్. చేస్తున్నాడు.

పరశురాం బక్కపల్చగా, తెల్లగా ఉంటాడు. తెల్లగా అంటే రాణీపాల్ తెలుపుకాదు. రాజ్ కపూర్ తెలుపూ కాదు. నలుపు అని చెప్పలేని తెలుపు అతనిది. బక్క పల్చగా ఉన్నాడని చెప్పటమంటే అతని ఆకారం అదే మోతాదులో ఉంది.

ఆయన బరువు ఏభై కిలోలకు మించి ఉండదు. ఆయన ముఖంలో గంభీరం తప్ప మరే భావమూ కన్పించదు. కళ్ళు కొంచెం లోతు. ముక్కు పొడుగ్గా ఉండి చివర కొనదేరి ఉంటుంది. గోలీ షోడాబుడ్డి మూతి లాటి దవడలు. తడి స్పర్శే ఎరుగని పెదవులు. నాసిక చివర ఇరువైపులా పరిణమించిన రేఖలు కాలువల్లా ఉంటాయి. పెదవుల చివర ఇరువైపులా అటువంటి పిల్ల కాలువలే ఉన్నాయి. ముఖం అంటే వృద్ధాప్య రేఖలు కన్పిస్తున్నాయి.

అతని ముఖం చూడగానే దీర్ఘకాలిక మలబద్ధక పీడితుడన్న భావం ఏర్పడుతుంది.

అందుకే అతనెప్పుడూ ముఖం ముడుచుకుని ర రబాడుతూ ఉంటాడు. ఇది తప్ప ప్రత్యేకించి అతనికి వేరే దుర్గుణాలు ఏం లేవు. పొగ త్రాగడు. పక్కా శాకాహారి. నస్యమన్నా, తాంబూలమన్నా సరిపడదు. ప్రతిరోజూ సాయంత్రం అతను ...... రెండు పెగ్గుల విస్కీ కేవలం తాగాలన్న కోరికతో కాదు, పగలంతా ఆఫీసులో ఆగ్రహంతో పళ్ళు కొరుకుతూ, పెదవులు బిగపడుతూ, కళ్ళల్లో నిప్పులు పోసుకుంటూ గడిపి వచ్చిన పరశురాం, మనసు తేలిక పడటానికి రెండు పెగ్గుల విస్కీ తీసుకోకపోతే హార్ట్ ఎటాక్ రావచ్చునన్న ఒక డాక్టర్ మిత్రుడు ఇచ్చిన సలహా మీదనే ఆయన ఔషధ పరిమాణంలో, సర్వరోగనివారిణి అయిన ర: దివ్యౌషధాన్ని సేవించటం జరుగుతూ ఉంది.

సెక్రటేరియేట్‌లో తొంభై శాతం ఉద్యోగులకు అతనంటే గిట్టదు. పరశురాముడి నవ్వుగాని, కనీసం చిరునవ్వుగాని చూసినవాళ్ళు అరుదు.

సాటి ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ ఏదైనా సస్పెన్షన్ అయినట్లు తెలిస్తే అతని ముఖంలో ఒక చిరునవ్వు కన్పించవచ్చు. తనకంటే జూనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ ఎవరికైనా 'సుఖరోగం' వచ్చిందని తెలిస్తే, అది ఎలా అతనికి సంక్రమించిందో అని ఆలోచించి మరింతసేపు నవ్వుతాడేమో! తనకంటే సీనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ ఎవరికైనా ఎయిడ్స్ రోగం వచ్చిందనో, లేక అతని భార్య ఎవరితోనైనా లేచిపోయిందన్న విషయమో విన్నప్పుడు పగలబడి నవ్వుతాడేమో!

మొత్తానికి అతనొక నెగెటివ్ టైప్. ఒక ఫైలుపై క్రింది ఉద్యోగస్థులంతా సానుకూలంగా వ్రాసినా మన పరశురాముడి పరశువు దెబ్బ దాని మీద పడవచ్చు చివరగా. ఎవరైనా మంత్రి ఏదైనా సిఫారసు చేస్తే వ్యతిరేకంగా మాత్రం చేయడు.

అధికారంలో ఉన్నవాళ్ళను వ్యతిరేకించే స్వభావ దోషం అతనికి లేదు. ఎవరికైనా ఏదైనా సహాయం చేస్తే అది ప్రభుత్వానికి నష్టం చేసినట్లవుతుందన్న భావం అతనిది.

ఆ విధంగా ప్రతికూల నిర్ణయాలు చేసి చేసి, ఫైళ్ళల్లో వ్యతిరేక రాతలు వ్రాసి వ్రాసి అతని ఉద్యోగ జీవితంలో మూడువంతుల భాగం విజయవ

ఁతంగా గడిచిపోయింది. ఇంకా మిగిలివున్న ఎనిమిది సంవత్సరాలలో ఏ సహాయం ఎవరికీ చేయకుండా గడిచిపోతే తన జీవితం సార్థకమవుతుందని పరశురాం భావిస్తాడు.

ఒకరోజు సాయంత్రం సమయం అయిదు గంటలు దాటింది. మరికొన్ని ఫైల్సును చూసే ఇంటికి పోవాలని పరశురాం అనుకున్నాడు.

ఒక ఫైల్లో క్రింది నుంచి జాయింట్ సెక్రటరీ వరకూ ఎంతో అనుకూలంగా ఉన్న విషయం మూడు రోజుల క్రితమే చూసి పరశురాం తను స్వయంగా వీటో ప్రయోగం చేయకుండా, ఆ వీటోకు నాందిగా ఏదో ఒకటి వ్రాయటానికి ప్రేరణ కలుగచేస్తూ జాయింట్ సెక్రటరీకి ఒక చిన్న సూచన ఇవ్వటం జరిగింది.

అయినాగాని 'సిగ్గులేని' ఆ జాయింట్ సెక్రటరీ మరింత అనుకూలమైన సిఫార్సు చేస్తూ ఈరోజే తనకు తిరిగి పంపించాడే?

మధ్యాహ్నం తర్వాత త్రాగిన రెండు కప్పుల కాఫీ పరశురాం కడుపులో గోదావరీ బేసిన్‌లో ఉన్నంత గ్యాస్‌ను సృష్టించింది. కొద్దిగా నొప్పిగా కూడా ఉంది. అయ్యయ్యో... కొంచెం గడబిడగా కూడా ఉన్నట్లుందే...

పరశురాం ఆ ఫైలు తీసుకుని తన యాంటీ రూంకు పోయి తలుపు వేసుకున్నాడు....

తర్వాత మూయబడిన తలుపు బాత్‌రూంది. డాబర్ కంపెనీవాళ్ళ "నేచర్ కేర్" ప్రకటనలోని వ్యక్తి కూర్చున్న మాదిరిగా కూర్చొని ఆ ఫైలును తల నుంచి తోకవరకు పరిశీలన చేసే మహాయాగానికి పూనుకున్నాడు. ఫైళ్లలో ఏ సర్కస్ చేయటానికైనా సామర్థ్యం గల పరశురాం ఆ ఫైలును మరింత నిశితంగా చూడాలని నిర్ణయించుకున్నాడు.

కడుపులో కలకలం సృష్టించిన ఇబ్బంది తొలగిపోవటంతో కలిగిన గొప్ప రిలీఫ్‌తో బాత్రూం నుండి ఆయన బయటకు రావటం జరిగింది. అయితే తీసుకెళ్ళిన ఫైలు మాత్రం అక్కడే వదిరి వచ్చాడు. ఫలితంగా ఆ ఫైలు బాత్రూంలోని ఫ్లష్ టాంక్‌పైనే కూర్చుని ఏకాంత వాస ప్రథమ పాదం మొదలుపెట్టింది.

మూడు రోజుల తర్వాత ఆ ఫైలు గూర్చి పరశురాం ప్రశ్నించటం జరిగింది. తనతో బాత్రూం వరకూ ఆ ఫైలు చేసిన ప్రయాణాన్ని పరశురాం పూర్తిగా మర్చిపోయాడు. "బల్లెం కన్పించకపోతే కుండను కూడా శోధించాలి" అనే సామెత మాదిరి ఆ ఫైలు గూర్చిన అన్వేషణా పరంపర అనంతంగా సాగింది. కానీ ఆ ఫైలు గూర్చిన విషయం అణువంతైనా తెలియలేదు.

'ఫైలు రీ కన్‌స్ట్రక్షన్' అనే పునర్నిర్మాణ కార్యక్రమం సత్వరమే ప్రారంభమైంది. వారంరోజుల్లో ఒక సరికొత్త ఫైలు పరశురాం ముందుకొచ్చింది.



ఆమె

ఇద్దరు ప్రేయసీ ప్రియులు పార్కులో మాట్లాడుకుంటున్నారు.

"రాధా! మీ ఫ్రెండు రాణీ చాలా మంచిది కదూ!" అడిగాడు గోపీ.

"ఒక్క మంచితనమేమిటీ. అందం, చదువు, డబ్బు అన్నీ ఉన్నాయి" అంది రాధ.

"అయితే నన్ను మర్చిపో రాధా నేనామెనే పెళ్లి చేసుకుంటాను"

—కె. అంజలిరాజ్ (మెట్‌పల్లి)

ఆ తాజా కాయితాలు కొత్త వాసనను విరజిమ్ముతుంటే పరశురాం తన నిర్ణయాన్ని ఆ ఫైలు చివరి పేజీలో రాయటం జరిగింది. కానీ ఆశ్చర్యకరంగా ఈసారి అతని నిర్ణయం అనుకూల ధోరణిలో ఉంది.

అసలా పాతఫైలు ఏమైనట్లు? అది ఎలా మాయమైంది? జె.కె.ఎల్.ఎఫ్, ఖలిస్తాన్ తీవ్రవాదులు, లేక నక్సలైట్లు వీళ్ళల్లో ఎవరైనా దాన్ని కిడ్నాప్ చేశారా?

అసలు జరిగిన విషయమేమిటంటే...

ఉదయం బాత్రూం శుభ్రపర్చటానికి వచ్చిన స్వీపర్ ఫ్లష్‌ట్యాంక్ పైన హాయిగా కూర్చున్న ఆ ఫైలును చూసి నీటి చుక్కలు పడకుండా దానిని వెంటిలేటర్ పైన చక్కగా పడుకోబెట్టడం జరిగింది. ఆ తర్వాత చాలా రోజులకు ఆ బాత్రూంలో పట్టిన బూజు దులిపేటప్పుడు ధూళి ముసుగు ధరించిన ఆ 'ఫైలు ముసలమ్మ' వెంటిలేటర్ నుండి క్రిందకు దించటం జరిగింది.

కానీ ఆ ముసలమ్మను శుభ్రం చేసి బయటకు తీసుకువచ్చే సరికి, తన పాత స్థానంలో ఒక జవ్వని విచారగ్రస్తురాలై కూర్చోకుండా, నవ్వుతూ ఉల్లాసంగా ఉండటం చూసి ఆ ముసలి హృదయం ముక్కలైంది. ఇక బ్రతకటం దుర్భరమైనందున ఆ వృద్ధురాలు అగ్నిలో దూకి ఆత్మహత్య చేసుకుంది.

★★★

సెక్రటేరియేట్‌లోని ఫైళ్ళు నేర్చుకోవలసిన ఒక గుణపాఠం... ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ ఎంత సీనియర్ అయినా, జూనియర్ అయినా, స్త్రీ అయినా, పురుషుడైనా మిమ్మల్ని బాత్రూంకు రమ్మనమని ఎంతగా బలవంతపెట్టినా దయచేసి అక్కడికి మాత్రం వెళ్ళవద్దు. ముందు జాగ్రత్త ఉంటే ముప్పు ఉండదు.

◆ ◆ ◆

